నారద వర్తమాన సమాచారం

ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డిపై వేటు !

గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డిపై చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది .

అందులో భాగంగా వెంకట్రెడ్డి పై సస్పెన్షన్ వేటు వేయడం తో పాటు కేసు నమోదు చేసేందుకు రంగం సిద్ధమైంది .

గత ప్రభుత్వంలో ఇసుక , బీచ్ శాండ్ , బొగ్గు , గనుల వ్యవహారంలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి .

ఏపీఎండీసీ ఎండీ వెంకటరెడ్డిపై వేటు ! | 1